'ఏం జరిగిం దేమిటి?'

'మీ కేం తెలుస్తుందండి మా మాయదారి గొడవలు. మా ఇంటిది — రత్తి — అల్లరో, రెడ్డిసత్తెయ్య నెరగరండీ — పుగాకు యాపారం, ఆడు దీనెంటపడినాడంట. అదంతా పుత్తది లెగండి. అసది పలుసీమకసాగితే ఏ మొగపతీగాడి కైనా సంతోసం లెగుతుందండి — ఎక్కితేనెంతెగండి. ఆడు దానెంట పడితేనేం, ఇ దాడెంట పడితేనేం. ఇద్దరూ అట్లు సాగించారు. నా కళ్ళపడిందండీ. ఏంపనే కుక్కపని అని కూతంత కసిరానండి. రెడ్డి సత్తెయ్య బంగోలగు దాడ తినాడు, శనిపతీగాడు. మా రత్తికూతరంటుందే — 'నే సీడ సావేసి తొంగున్నా. ఆడొచ్చి ఎగబడి సరసమాడబోతుంటే, ఏటిది సత్తెయ్యా, నా మొగోడు సూత్తే, నన్ను సీకేత్తాడన్నాను. ఆడు ఇనిపించుకోకుండా రగడ సాగిత్తుంటే, నువ్వొచ్చావ్ — ఏంతేనసి' అన్నదండి. నాకు మా చెడ్డ తిట్టుగా లేసుకొచ్చిందండి. ఎందుకంటారా! రత్తి అబద్దమాడిందండీ — అది మరో పరాయి శనిగాడితో వుందని నాకు తెలిత్తే నేను దాన్ని సంపి సీరి ఎండేత్తానంట. నాయంత మంచివోడు భూపపంచంమీద వుండా డంటారా! నే నట్టాంటివోణ్ణి కానని తెలుసు. అంటే అబద్ధమాడిందన్న మాటేగా — నూరు సెప్పండి, ఎయ్యి సెప్పండి— నాలిక పసును, మాటనిలకడ కత్తిదెబ్బ సమమండి. ఆమాట్టునే నన్నా 'ఓసెర్రిమొగమా, ను వ్వేయాలుగాడితో లేసెడితే నా కెంతుకే. ఆడితో నాకుసింది ఎందుకబద్దమాడినా సెప్పు' అన్నానండి. నో రెల్లబెట్టింది గుంట. ఛూత్ అబద్ధం ముదరష్టం పిల్ల.'

